
కోహీర్‌లో మిఠాయిలను తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు


కోహీర్ : మద్రిలో సంబురాలు నిర్వహిస్తున్న సర్పంచ్ రమేశ్, తదితరులు


కోహీర్‌లో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# ప్రజలకు రుణపడి ఉంటా

- ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు గెలుపు
- రెండో సారి బీఆర్ఎస్ అభ్యర్థిగా విజయం
- గీతం యూనివర్సిటీ వద్ద సంబురాలు నిర్వహించిన నాయకులు, కార్యకర్తలు
- కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్‌పై 13,310 మెజార్టీతో గెలుపు

జహీరాబాద్, డిసెంబర్ 3 : జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు గెలుపొందారు. ఆదివారం గీతం యూనివర్సిటీలో శాసనసభ ఎన్నికల ఓట్లు లెక్కింపు నిర్వహించగా, కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్‌పై బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు విజయం సాధించారు. నియోజకవర్గంలో పో లైన ఓట్లను 17 రౌండ్లు లెక్కించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొ నింటి మాణిక్‌రావుకు 96,930 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్య ర్థి చంద్రశేఖర్‌కు 83,620ఓట్లు, బీజేపీ అభ్యర్థి రాంచందర్‌కు 13,454ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రా వు, కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్‌పై 13,310ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రతి రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మెజార్టీ సాధించారు. 5వ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ 681ఓట్లు మెజార్టీ సాధించగా, మిగతా రౌండ్లలో బీఆర్ఎస్ అభ్యర్థి మెజార్టీ సాధించారు. ఎన్నికల అధికారులు 12రౌండ్ల వరకు ఓట్లు వివరాలు ప్రకటించారు.


జహీరాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందిన మాణిక్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న టెలికం బోర్డు సభ్యులు పవార్ శంకర్‌నాయక్

**ఎమ్మెల్యేగా రెండోసారి గెలుపు**

జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే మాణిక్‌రావు బీఆర్ఎస్ తరపున రెండోసారి గెలుపొందారు. 2018లో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందగా, ప్రస్తుతం విజయం సాధించారు. శాసనసభ ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యే మాణిక్‌రావును ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**పతి ఒక్కరికి రుణపడి ఉంటా..**



జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు కష్టాకాలంలో బీఆర్ఎస్ వెంట ఉండి, శాసన సభ ఎన్నికలో ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని జహీరాబాద్ ఎమ్మె ల్యే మాణిక్‌రావు తెలిపారు. ఎన్నికలో గెలుపొందిన వెంటనే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకొన్నారు. టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీ ర్, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్‌తో పాటు పలువురు సంబురాల్లో పాల్గొన్నారు. రాష్ట్ర బేవరేజేస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థికి మాణిక్‌రావు విజయం కోసం పని చేసిన ప్రజాప్రతినిధులకు, నాయకుల కు, కార్యకర్తకలు పార్టీ ఎప్పుడు రుణపడి ఉంటుందన్నారు.

– ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు


ఎమ్మెల్యేగా మాణిక్‌రావు గెలుపొందడంతో సంబురాలు జరుపుకుంటున్న నాయకులు

**జహీరాబాద్ నియోజకవర్గంలో రౌండ్ల వారీగా వచ్చిన ఓట్లు**

| రౌండ్ | బీఆర్ఎస్ | కాంగ్రెస్ | బీజేపీ | బీఎస్పీ | అధిక్యం |
|---|---|---|---|---|---|
| 1. | 4862 | 4714 | 363 | 493 | 148 |
| 2. | 4707 | 4018 | 600 | 315 | 689 |
| 3. | 4491 | 4470 | 341 | 187 | 21 |
| 4. | 5234 | 4956 | 415 | 360 | 278 |
| 5. | 4947 | 5402 | 667 | 320 | 455 |
| 6. | 5470 | 5245 | 555 | 351 | 225 |
| 7. | 5060 | 4627 | 658 | 302 | 433 |
| 8. | 5549 | 5097 | 948 | 226 | 452 |
| 9. | 6130 | 5328 | 1064 | 362 | 802 |
| 10. | 6584 | 4696 | 1644 | 161 | 1888 |
| 11. | 6876 | 3674 | 1340 | 159 | 3202 |
| 12. | 6214 | 3866 | 1381 | 132 | 2400 |
| 13. | 4923 | 4882 | 834 | 325 | 41 |
| 14. | 5795 | 5756 | 629 | 405 | 39 |
| 15. | 6743 | 5189 | 629 | 405 | 1554 |
| 16. | 5373 | 4150 | 811 | 180 | 1223 |
| 17. | 1901 | 2206 | 183 | 119 | 297 |

## హరీశ్‌రావు ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్యే

జహీరాబాద్, డిసెంబర్ 3 మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆదివారం జరిగిన పోలింగ్ ఓట్లు లెక్కింపులో జహీరాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందిన మాణిక్‌రావు హైదరాబాద్‌లోని మాజీ మంత్రి హరీశ్‌రావు క్యాంపు కార్యాలయానికి వెళ్లి కలిశారు. ఎన్నికల్లో గెలుపొందిన మాణిక్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, టీఎస్ఐడీ చైర్మన్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు జి. గుండప్ప, తంజీం, నామ రవికిరణ్, సుభాశ్ రెడ్డి తదితరులు ఉన్నారు.


మంత్రి హరీశ్‌రావును కలసిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

## సంబురాల్లో బీఆర్ఎస్ శ్రేణులు

న్యాల్‌కల్, డిసెంబర్ 3: ఎన్నికల ఫలితాలను చూస్తే మండలంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు హోరాహోరిగా పోటీపడ్డాయి. మండలంలోని 37గ్రామ పంచాయతీల్లో మొత్తం 47,449మంది ఓటర్లు ఉండగా, 37,494 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మండలంలో 79శాతం పోలింగ్ నమోదైంది. ఆదివారం ప్రకటించిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన కొనింటి మాణిక్‌రావుకు 16,411 ఓట్లు పడగా, కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ చంద్రశేఖర్‌రావుకు 16,506 ఓట్లు పడ్డాయి. దీంతో మండలంలో కాంగ్రెస్‌కు 95 ఓట్ల స్వల్ప మెజార్టీ మాత్రమే లభించింది. మండలంలో ఏ ఏ పార్టీకి ఎన్ని ఓట్లు పడ్డాయో చూసుకుంటే, ముఖ్యంగా బీఆర్ఎస్‌కు మండలంలోని రాజోలా గ్రామంలో–102, బసంత్‌పూర్‌లో – 93, మిర్జాపూర్(బీ)లో–118, చీకూర్తిలో 122, అమీరాబాద్‌లో–11, కాకిజనవాడలో–30, ముర్తుజాపూర్‌లో–69, చాల్కి లో–25, ఇబ్రహీంపూర్‌లో– 31, రాంతీర్థంలో– 71, రత్నాపూర్‌లో–83, మల్గిలో–38, చినిగేపల్లిలో–109, అత్నూర్‌లో–32, వడ్డిలో– 228, గుంజోట్టిలో–127, ముంగిలో–51, రేజింతల్‌లో –94, న్యామతాబాద్‌లో– 2ఓట్లు పడ్డాయి. హుస్సేన్‌నగర్‌లో మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు సరిసమానంగా 312ఓట్లు పడ్డాయి. కాంగ్రెస్ పార్టీకి గాను మామిడ్గి గ్రామంలో – 159, కల్‌బేమల్‌లో 147, మెటల్‌కుంటలో–233, కలీల్‌పూర్‌లో–69, డప్పూర్‌లో–153, హుస్సెల్లిలో–27, రాఘవపూర్‌లో–58, మరియంపూర్‌లో–31, న్యాల్‌కల్‌లో –9, శంశోల్లాపూర్‌లో–96, గణేశ్‌పూర్‌లో–36, హద్నూర్‌లో–230, రుక్మాపూర్‌లో–4, మిర్జాపూర్(ఎన్)లో–116, టేకూర్‌లో–20, గంగ్వార్‌లో–1 ఓట్లు పడ్డాయి. ఈ ఎన్నికల్లో పోటీచేసిన ఇతర పార్టీలతో పాటు స్వతం త్ర అభ్యర్థులకు కలిపి 4,577 ఓట్లు పడ్డాయి. అయితే బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు గెలుపొందడంతో మండల బీఆర్ఎస్ శ్రేణులు సంబురాల్లో చేసుకున్నారు.


విజయోత్సవ ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

# బీఆర్ఎస్‌కి 46.49 శాతం

- పోటీలో 22మంది అభ్యరులు
- జహీరాబాద్‌లో నోటాకు 611 ఓట్లు
- పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 1326

జహీరాబాద్, డిసెంబర్ 3: శాసన సభ ఎన్నికల్లో 22 మంది అభ్యర్థులు పోటీ చేశారు. వారికి వచ్చిన ఓట్లు, ఓట్లు శాతం ఇలా ఉన్నాయి. బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు కు 96,900 ఈవీఎంల ద్వారా రాగా, పోస్టల్ బ్యాలెట్ 292 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి ఏ. చంద్రశేఖర్‌కు 83, 620ఓట్లు రాగా, పోస్టల్ బ్యాలెట్‌లో 795 ఓట్లు పోలు కావడం జరిగింది. బీజేపీ అభ్యర్థి రాంచందర్‌కు 13,454 ఓట్లు రాగా, పోస్టల్ బ్యాలెట్‌లో 191 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి జంగం గోపికి 5214 ఓట్లు రాగా, పోస్టల్ బ్యాలెట్‌లో 37 ఓట్లు వచ్చాయి. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ అభ్యర్థుల్లో కిషన్ (భారతీయ స్వదేశ కాంగ్రెస్)కు 151 ఓట్లు, బి. చంద్రకాంత్ బహూజన ముక్తి పార్టీకి 183, నర్సింహులు ఎలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీకి 1174 ఓట్లు వచ్చాయి. నవోదయ సిద్ధు విద్యార్థుల రాజకీయ పార్టీకి 190, మర్రి దుర్గేశ్, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా(ఏ)కు 179 ఓట్లు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఒకటి వచ్చింది. మార్కు బాబుకు 109 ఓట్లు రాగా, పోస్టల్ బ్యాలెట్‌లో 5 ఓట్లు వచ్చాయి. మ్యాతరి మహేందర్‌కు 186, రమేశ్‌కు 226, సీహెచ్, రుబేన్ 494, ఉల్లాస్ 317, గుండమ్మకు 511, దిగ్వాల్ రమేశ్‌కు 1630, ప్రవీణ్‌కు 1135, మొగుడంపల్లి ఆశప్ప 497, రాములు హుగ్గెల్లి 665, శివశంకర్ 137, శ్రీనివాస్, 85, హేమనంద తబలాకు 82ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ 46.49శాతం, కాంగ్రెస్ 40.37శాతం, బీజేపీ 6.53 శాతం, బీఎస్పీ 2.51 శాతం ఓట్లు సాధించింది. శాసన సభ ఎన్నికల్లో నోటకు 611 మంది ఓట్లు వేశారు. ఈవీఎం ద్వారా 2,07,763 ఓట్లు పోలవగా, పోస్టల్ బ్యాలెట్‌లో 1326 ఓట్లు పోలయ్యాయి. శాసన సభ ఎన్నికల్లో మొత్తం 2,09,089 ఓట్లు పోలయ్యాయి.